క్లుప్తంగా

ఎమ్మెల్యేను కలిసిన డీఎస్పీ



మెమెంటో అందజేస్తున్న డీఎస్పీ

దమ్మపేట: స్థానిక ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావును పాల్వంచ డీఎస్పీ వెంకటేష్ మర్యాదపూర్వకంగా కలిశారు. శుక్రవారం పాల్వంచ డీఎస్పీ ఎమ్మెల్యే మెచ్చాను ఆయన నివాసం తాటిసుబ్బన్నగూడెం గ్రామంలో కలసి, మర్యాదపూర్వకంగా శాలువాతో సత్కరించి, మెమెంటోను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శ్రావణ్‌కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాలకు విద్యుత్ మోటార్ వితరణ



మోటార్‌ను ప్రారంభిస్తున్న ఎంఈఓ

చండ్రుగొండ : మండలంలోని మహ్మద్‌నగర్‌లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో గ్రామానికి చెందిన రామిశెట్టి భద్రరావు వితరణగా అందజేసిన విద్యుత్ మోటారును విద్యాశాఖాధికారి సత్తెనపల్లి సత్యనారాయణ శుక్రవారం ప్రారంభించారు. ఉపాధ్యాయులు కె.శ్రీలక్ష్మి, ఆరీఫ్‌హుస్సేన్, ఆనంద్‌కుమార్, దేవరామ్, సేవ్యా, ఎస్ఎంసీ చైర్మన్ కమాల్, రంజాన్, పీర్ అహమద్ పాల్గొన్నారు.

సమావేశాన్ని జయప్రదం చేయండి



మాట్లాడుతున్న అయోధ్య

మణుగూరు రూరల్: ఈ నెల 20న వాసవీనగర్‌లోని గిరిజన భవనంలో నిర్వహించే సీపీఐ పినపాక నియోజకవర్గస్థాయి జనరల్ బాడీ సమావేశాన్ని జయప్రదం చేయాలని పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.అయోధ్య పిలుపునిచ్చారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నాయన్నారు. ఈ సమావేశంలో జిల్లా మహిళా సమైక్య కార్యదర్శి మున్నా లక్ష్మీకుమారి, నియోజకవర్గ కార్యదర్శి సరెడ్డి పుల్లారెడ్డి, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు లక్ష్మీనారాయణ, మోహన్‌రావు, సోందే కుటుంబరావు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం

అశ్వాపురం: మండల పరిధిలోని జగ్గారం గ్రామానికి చెందిన కదురు నాగరాజు ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడగా శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ నాయకులు నాగరాజు కుటుంబానికి రూ.5 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కోడి అమరేందర్, జెడ్పీటీసీ సూదిరెడ్డి సులక్షణ, సర్పంచ్ సున్నం రాంబాబు, వైస్ ఎంపీపీ వీరభద్రం, రైతుబంధు సమితి మండలాధ్యక్షుడు గజ్జల లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీపీ కొల్లు మల్లారెడ్డి, మాజీ జెడ్పీటీసీ తోకల లత, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎన్నా అశోక్‌కుమార్, కృష్ణార్జున్‌రావు, సూదిరెడ్డి గోపాలకృష్ణారెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇష్టపడి చదవండి

అశ్వాపురం: విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని అశ్వాపురం ఎస్సై సురేష్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పదో తరగతి విద్యార్థులకు ప్రిన్సిపల్ సత్యప్రకాష్ అధ్యక్షతన శుక్రవారం టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. విజేతలకు ఎస్సై సురేష్ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రతీ విద్యార్థి లక్ష్యాలను నిర్దేశించుకొని లక్ష్య సాధనకు పట్టుదలతో చదవాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ సత్యప్రకాష్, జిల్లా పరిషత్ పాఠశాలల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వేడుకలకు ఏర్పాట్లు పూర్తి

మణుగూరు రూరల్: మహాశివరాత్రి పండుగ సందర్భంగా రామానుజవరం పంచాయతీ కొండాయిగూడెం గ్రామంలో వేంచేసియున్న శ్రీ భ్రమరాంబ సమేత వైద్యనాథ లింగేశ్వర స్వామి ఆలయంలో భక్తుల సౌకర్యార్థం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు సర్పంచ్ బాడిశ సతీష్ శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆలయ ప్రాంగణంలో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించినట్లు, వాహనాలను నిలిపేందుకు పార్కింగ్ స్థలం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భక్తులెవ్వరూ కూడా గోదావరి నది ప్రవాహం ఎక్కువగా ఉన్న ప్రాంతాలకు వెళ్లొద్దన్నారు.

ముస్తాబైన శివాలయాలు

నేడు మహా శివరాత్రి

- వైభవంగా శివపార్వతుల కల్యాణం
- ఏర్పాట్లు పూర్తి చేసిన ఆలయ కమిటీలు

నేడు(శనివారం) జరిగే శివరాత్రి వేడుకలకు జిల్లాలోని అన్ని శివాలయాలు ముస్తాబయ్యాయి. ఈ మేరకు శుక్రవారం ఆలయ కమిటీలు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. శివపార్వతుల కల్యాణాన్ని వైభవంగా నిర్వహించనుండగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొననున్నారు.



అన్నపురెడ్డిపల్లి: శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున ఆలయం ఎదుట చలువ పందిళ్లు..

జిల్లాలోనే అతి పెద్ద శివాలయం..

అన్నపురెడ్డిపల్లి: భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోనే అతి పెద్ద శివాలయంగా పేరుగాంచిన అన్నపురెడ్డిపల్లిలోని శ్రీభ్రమరాంబ సమేత మల్లికార్జున(మృత్యుంజయ) స్వామి వారి దేవాలయం శివపార్వతుల కల్యాణానికి ముస్తాబైంది. వేడుకలకు ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. మహాశివరాత్రి సందర్భంగా ఆలయాన్ని వివిధ రకాల విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఉత్సవాలు జరిగే మైదానాన్ని శుభ్రపరిచి, కల్యాణ మండపానికి రంగులు వేశారు. ఉమ్మడి జిల్లాల నుంచి వేల సంఖ్యలో భక్తులు తరలిరానున్న నేపథ్యంలో ఆలయంలో క్యూలైన్‌లు, వసతులను ఏర్పాటు చేశారు. సత్తుపల్లి, కొత్తగూడెం నుంచి ఆర్టీసీ బస్సులను నడపనున్నారు. భక్తుల సౌకర్యార్థం ఆలయంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ మేనేజర్ రమణ తెలిపారు.



చండ్రుగొండ: కనకగిరి గుట్టలపై కొలువై ఉన్న వీరభద్రుడి ఆలయం



మణుగూరుటౌన్: గోదావరి తీరంలోని శ్రీ భ్రమరాంబ సమేత ఆలయం

దండాకారణ్యం జనజాతరకు సిద్ధం...

చండ్రుగొండ: మండలంలోని బెండాలపాడు శివారు కనకగిరి గుట్టలపై ఉన్న వీరభద్రుడి ఆలయం ముస్తాబైంది. గుట్టలపైభాగంలో ఉన్న కోనేరులో నిత్యం నీటి నిల్వ ఉండటం విశేషం. అయితే శివరాత్రి పర్వదినం ముగిసిన తరువాత ఈ కోనేరులోని నీటిని తమ పంట చేలలో చల్లుకుంటే పంటలు బాగా పండుతాయని రైతుల విశ్వాసం.

ఆలయం వరకు బస్సులు

హస్తాలవీరన్నస్వామి ఆలయం వరకు శివరాత్రి సందర్భంగా ప్రత్యేకంగా ఆర్టీసీ బస్సు సర్వీసులు నడిపించనున్నట్లు ఆర్టీసీ డీవీఎం బాణాల వెకటేశ్వరరావు తెలిపారు. అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ కమిటి అధ్యక్ష, కార్యదర్శులు బొర్రా సురేష్, ఇనగంటి నాగరత్నం తెలిపారు. పది వేల మంది భక్తులకు అన్నదానం చేయనున్నట్లు తెలిపారు.

దీపపు కాంతుల నడుమ...



దమ్మపేట: విద్యుత్ వెలుగులో దుర్గమల్లేశ్వరస్వామి



అశ్వారావుపేటరూరల్: దీపాలంకరణలో మామిళ్లవారిగూడెం శివాలయం

దమ్మపేట: మండల పరిధిలోని ముష్టిబండ గ్రామ శివారులో గుట్టపై ఉన్న శ్రీ దుర్గమల్లేశ్వరస్వామి ఆలయం విద్యుద్దీపపు కాంతులతో శోభాయమానంగా ప్రకాశిస్తోంది. శివరాత్రి పర్వదినం సందర్భంగా ఆలయంలో పూజలకు , ఆదివారం నిర్వహించే అన్నదానానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరవ్వాలని ఆలయ కమిటీ చైర్మన్ రావు గంగాధరరావు ఒక ప్రకటనలో తెలిపారు.

కాకతీయు కాలంనాటి నీలకంఠేశ్వరస్వామి...

మణుగూరుటౌన్: మండలంలోని పాత మణుగూరులోని శ్రీనీలకంఠేశ్వరస్వామి ఆలయం కాకతీయుల కాలం నాటి అతి పురాతన ఆలయం కావడంతో మండలంలోని భక్తులు పెద్దసంఖ్యలో ఇక్కడకు వచ్చి మొక్కులు చెల్లించుకుంటారు. మండలంలోని రామానుజవరం పంచాయతీ పరిధిలోని కొండాయిగూడెం గ్రామ సమీపంలోని గోదావరి తీరంలో ఉన్న భ్రమరాంభ సమేత ఆలయానికి భక్తులు వచ్చి గోదావరిలో పుణ్య స్నానాలు చేసి ఆలయంలో పూజలు చేసి స్వామివారికి మొక్కులు చెల్లించుకుంటారు. మణుగూరు ఏరియాలోని పీవీకాలనీలో ఉన్న శివాలయంలో శివరాత్రి వేడుకలను సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో ముస్తాబు చేశారు.

అశ్వారావుపేటరూరల్: మండలంలోని మామిళ్లవారిగూడెం గ్రామంలోగల పురాతన కాలం నాటి శ్రీ మల్లేశ్వర స్వామి ఆలయం దగ్గర జాతర ఉత్సవాలను నిర్వహించనున్నారు. వినాయకపురం గ్రామం వద్దగల శ్రీ యంత్రరాజాసహిత మల్లేశ్వరస్వామి ఆలయం, వేదాంతపురం అటవీ ప్రాంతంలోగల గంగానమ్మ తల్లి ఆలయం, మండల కేంద్రంలోని కోనేరుబజార్ వద్దగల శివాలయాలను మహా శివరాత్రి పండుగ సందర్భంగా విద్యుత్ దీపాలతో అందంగా ముస్తాబు చేశారు.

వైద్య సౌకర్యాలు మెరుగుపరచాలి



ఎస్ఎఫ్‌సీ చైర్మన్ అండ్ సీఈఓతో నాయకులు

అశ్వాపురం: మండల కేంద్రంలోని గౌతమీనగర్ కాలనీలోని భారజల కర్మాగారం అతిథి గృహంలో భారజల కర్మాగారం ఎంప్లాయిస్, సూపర్‌వైజర్ స్టాఫ్ అసోసియేషన్‌ల ఆఫీస్ బేరర్లు జీఎం కేవీ.థాలేతో ఎస్ఎఫ్‌సీ హైదరాబాద్ చైర్మన్ అండ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ కోమల్ కపూర్‌ను కలిశారు. ఉద్యోగులకు వైద్య సౌకర్యాలు, సదుపాయాలపై విన్నవించారు. ఎస్ఎఫ్‌సీ హైదరాబాద్, భారజల కర్మాగారం ఉద్యోగులకు కలిపి వైద్య సౌకర్యాలు ఉన్నందున వైద్య సౌకర్యాలపై ఉద్యోగులు పడుతున్న ఇబ్బందులను నాయకులు విన్నవించి వైద్య సౌకర్యాలు మెరుగుపరచాలని కోరారు. త్వరలో సమస్యలు పరిష్కరిస్తామని సీఈఓ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడు పాద్య కేశవరావు, ఉపాధ్యక్షుడు వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శి రాయల రాజేష్, సూపర్‌వైజర్ స్టాఫ్ అసోసియేషన్ అధ్యక్షుడు గడ్డం రమేష్, కార్యదర్శి కేవీ.రాజు, జీఎస్.రావు తదితరులు పాల్గొన్నారు.

అగ్నిమాపక పరికరాలపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న రాజేశ్వరరావు

మణుగూరు రూరల్: సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియాలోని మణుగూరు ఓసీ గనిలో ఓబీ వెలికితీత పనులు నిర్వహిస్తున్న కేఎల్‌పీ మహాలక్ష్మీ ఆఫ్ లోడింగ్ కంపెనీ కార్మికులకు శుక్రవారం గని ప్రాజెక్ట్ ఆఫీసర్ శ్రీనివాసచారి ఆధ్వర్యంలో అగ్నిమాపక పరికరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గని మేనేజర్ బి.రాజేశ్వరరావు మాట్లాడుతూ... అగ్నిమాపక పరికరాలు వినియోగంపై కార్మికులకు అవగాహన కల్పించారు. రక్షణ సూత్రాలను పాటిస్తూ ప్రమాద రహిత గనికి పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో రక్షణ అధికారి భాస్కర్ రావు, షిఫ్ట్ ఇన్‌చార్జ్ సిహెచ్.సదయ్య, సేఫ్టీ ఓవర్‌మెన్ పి.కిరణ్‌కుమార్, ఆఫ్ లోడింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

దుస్తులు, నిత్యావసరాల పంపిణీ



దుస్తులు పంపిణీ చేస్తున్న అధికారులు

దుమ్ముగూడెం: ఛత్తీస్‌గఢ్ సుక్మా జిల్లా కుంట బ్లాక్ పరిధిలోని కిష్టారం పోలీస్‌స్టేషన్ పరిధిలోని దుబ్బమార్క గ్రామంలో నూతనంగా ఏర్పాటుచేసిన బేస్‌క్యాంపులో సివిక్‌యాక్షన్ కార్యక్రమంలో భాగంగా గ్రామస్తులకు శుక్రవారం దుస్తులు, నిత్యావసరాలు, మందులు అందచేశారు. కుంటా రేంజ్ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ శ్రీ సునీత్ కుమార్ రాయ్, 208 కోబ్రా కమాండెంట్ శ్రీ జితేంద్ర కుమార్ ఓజా, 212 కార్ప్స్ కమాండెంట్ దీపక్ కుమార్ శ్రీ వాస్తవ ఆధ్వర్యం ప్రజా చైతన్య ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు ప్రజా సంక్షేమం కోసం ఆహార పదార్థాలు, క్రీడా వస్తువులు, దుస్తులు, విద్యకు సంబంధించిన వస్తువులు తదితరాలను గ్రామస్తులకు పంపిణీ చేశారు. దీంతో పాటు గ్రామంలోని అస్వస్థతకు గురైన వారికి వైద్య శిబిరం నిర్వహించి వారికి వైద్యం అందించి మందులు అందుబాటులో ఉంచారు. ఈ కార్యక్రమంలో శ్రీ ప్రమోద్ చౌదరి సెకండ్ ఇన్ కమాండింగ్ ఆఫీసర్ 208 కోబ్రా, శ్రీ కుమార్ అలోక్ సెకండ్ ఇన్ కమాండింగ్ ఆఫీసర్ 212 కార్ప్స్, శ్రీ హిమాన్షు బడోలా డిప్యూటీ కమాండెంట్ 208 కోబ్రా, శ్రీ గౌరవ్ మండల్ ఏఈడీఎస్పీ సుక్మా, శ్రీ గిరిజాశంకర్ సావ్ డీఎస్పీ, భవేష్ షిండే ఎస్‌హెచ్ఓ కిష్టారం, గ్రామ పటేల్ డబ్బమార్క, గ్రామస్తులు పాల్గొన్నారు.

రాష్ట్ర అభివృద్ధి బీజేపీతోనే సాధ్యం



మాట్లాడుతున్న కుంజా సత్యవతి

భద్రాచలంటౌన్: తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి బీజేపీతోనే సాధ్యమని రాష్ట్ర కార్యదర్శి కుంజా సత్యవతి అన్నారు. భద్రాచలం మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రజా గోష బీజేపీ భరోషా కార్యక్రమంలో భాగంగా పాత మార్కెట్ రోడ్డులో శక్తి కేంద్ర స్ట్రీట్ కార్నర్ మీటింగ్ సమావేశంను శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో కుటుంబ, అరాచక పాలన అంతమయ్యే సమయం ఆసన్నమైందన్నారు. అవినీతి తెలంగాణ నుంచి పారదర్శక బంగారు తెలంగాణకు బాటలు వేసే శక్తి బీజేపీకే ఉందన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజలందరూ డబుల్ ఇంజన్ సర్కార్‌కు బీజేపీకే ఓటు వేసి అప్పుల పాలైన తెలంగాణని అభివృద్ధి పథంలో నడిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ పార్లమెంట్ కన్వీనర్ ముసుగు శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి నిడదవోలు నాగబాబు, మండల అధ్యక్షుడు రామ్మోహన్‌రావు, కోటేశ్వరి, వెంకన్న, సుదర్శన్, శ్రీహరి, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, ఉంపేందర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

హాథ్‌సే హాథ్ జోడో యాత్ర ప్రారంభం

చండ్రుగొండ: మండలంలోని వెంకటియాతండాలో హాథ్ సే హాథ్ జోడో అభియాన్ యాత్రను ములకలపల్లి జెడ్పీటీసీ, టీపీసీసీ సభ్యురాలు సున్నం నాగమణి శుక్రవారం సాయంత్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాహుల్‌గాంధీ ఆదేశాల మేరకు కాంగ్రెస్ అధికారంలోకి వస్తే చేపట్టే సంక్షేమ కార్యక్రమాల కరపత్రాలను ఇంటింటికి పంచినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దారం గోవిందరెడ్డి, రామిశెట్టి వెంకటేశ్వర్లు, ఆర్.సురేష్, బడుగు కృష్ణవేణి, బాణోత్ వీరన్న, జామ్లు, దేవి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

‘పోడు’పై హక్కు లేదనడం సరికాదు



మాట్లాడుతున్న సతీష్‌కుమార్

దుమ్ముగూడెం: పోడు భూములపై ఆదివాసీలకి హక్కు లేదనడం సరికాదని బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు చెరుకూరి సతీష్ అన్నారు. శుక్రవారం మండలంలోని గౌరవరం గ్రామంలో ప్రజాగోసా బీజేపీ భరోసా సమావేశం శక్తి కేంద్రం ఇన్‌చార్జ్ అపక శ్రీనివాస్, మండల అధ్యక్షుడు తెల్లం శేఖర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సీఎం కేసీఆర్ పోడు భూములకు పట్టాలు ఇవ్వకుండా మభ్యపెట్టి మాయమాటలు చెబుతున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం నిరుపేదలకు ఉచిత బియ్యం, ఆయుస్మాన్ భారత్‌తో కార్పొరేట్ స్థాయిలో ఉచిత వైద్యం అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం నియోజక వర్గ కన్వీనర్ గొలకోటి త్రినాథరావు, నాయకులు కుర్సం వసంతరావు, తెల్లం చలపతి, రాంబాబు, గొంది లక్ష్మణ్‌రావు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు



దమ్మపేట: కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు

సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు శుక్రవారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, అభిమానులు కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. వైద్యశాలలో పండ్లు, బ్రెడ్డు, పాలు పంపిణీ చేశారు. పలు చోట్ల సీఎం కేసీఆర్ చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహించారు. ఆలయాల్లో సీఎం పేరు మీద పూజలు నిర్వహించారు. మొక్కలు నాటారు.

– సాక్షి నెట్‌వర్క్



భద్రాచలం: రామాలయంలో పూజలు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



ములకలపల్లిలో..



చండ్రుగొండలో...



మణుగూరు రూరల్: కేక్ కట్ చేస్తున్న నాయకులు



దుమ్ముగూడెం: పండ్లు పంచుతున్న నాయకులు



అశ్వారావుపేటరూరల్: నేపాల్ దేశంలో కేసీఆర్ ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు



అన్నపురెడ్డిపల్లిలో..



కరకగూడెంలో...



అశ్వాపురం: పీహెచ్‌సీలో మొక్కలు నాటుతున్న నాయకులు

పరామర్శ..

మణుగూరు రూరల్: మణుగూరు మున్సిపాలిటీ ఆదర్శనగర్‌కు చెందిన దేవళ్ల రంగమ్మ మృతిచెందగా రంగమ్మ మృతదేహాన్ని పినపాక మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. పరామర్శించిన వారిలో పల్లపు తిరుమలేష్, బత్తుల కోటయ్య, చల్ల శ్రీను, కటుకూరి శ్రీనివాసరావు, పాతురి వెంకన్న, దొడ్డపనేని మధుకుమార్, తమ్మిశెట్టి సాంబ, పూనెం చంద్రశేఖర్, కారం నాగేంద్రబాబు, ప్రకాష్ ఉన్నారు.

రేగా సతీమణి పరామర్శ..

మండలంలోని పీవీ కాలనీకి చెందిన ఇజ్రాయేల్ అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్ రేగా కాంతారావు సతీమణి రేగా సుధారాణి ఇంటికి వెళ్లి పరామర్శించారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇసుక రీచ్‌ల పరిశీలన

దుమ్ముగూడెం: మండలంలో నూతన ఇసుక రీచ్‌లను అధికారులు శుక్రవారం పరిశీలించారు. ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసే రెండు ఇసుక రీచ్‌లను గంగోలు, నడికుడి పంచాయతీల పరిధిలోని గోదావరి ప్రాంతాల్లో ఏర్పాటు చేసేందుకు అవకాశాలను పరిశీలిస్తుంది. ఈ నేపథ్యంలో మండల రెవెన్యూ అధికారులు, ఇరిగేషన్ శాఖ, భూగర్భజల శాఖ అధికారులు గోదావరి నదిలో ఐదు హెక్టార్లలో పరిశీలన చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ ఆదినారాయణ, సర్వేయర్ నర్సయ్య, ఇరిగేషన్ జేఈ రాజ్‌సుహాస్, అధికారి నవరాం తదితరులు పాల్గొన్నారు.



అటెన్షన్ ప్లీజ్

అసంపూర్తిగా ‘డబుల్’ ఇళ్లు



మండల పరిధిలోని మామిళ్లవాయి గిరిజన గ్రామంలో డబుల్‌బెడ్ రూం ఇళ్లు అసంపూర్తిగా నిలిచిపోయాయి. 2017 డిసెంబర్ 22న అప్పటి ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు 30 డబుల్‌బెడ్‌రూం ఇళ్ల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. నిర్మాణ పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్ కొంత కాలం ఇళ్ల నిర్మాణాల పనులు చేపట్టి అర్థాంతరంగా పనులు నిలిపివేశారు. శంకుస్థాపన చేసి ఐదేళ్లు గడిచినా ఒక్క ఇంటి నిర్మాణం కూడా పూర్తి కాలేదు. అధికారులు స్పందించి డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణాలపై దృష్టి సారించాలని గిరిజన ప్రజలు కోరుతున్నారు.

– అశ్వాపురం

ప్రశ్నించాల్సిన అధికారి : ప్రసాద్, ఏఈ, ఐటీడీఏ,
సెల్ నంబర్ : 7989804659